ఉత్సవము జరుగును. కళ్యాణోత్సవము ప్రతి సం॥ వైశాఖ శుద్ధ ఏకాదశి తొమ్మిది రోజులు జరుగును. దీనిని బ్రహ్మోత్సవ మంటారు. డోలోత్సవం ప్రతి సం॥ ఫాల్గుణ శుక్ల పూర్ణిమరోజున జరుగుతుంది. ఈ రెండు ఉత్సవములను చూచుటకు కొన్ని వేల మంది వచ్చి దేవుని దర్శింతురు.

ఈ క్షేత్రము శ్రీకాకుళంనకు 9 మైళ్ళ దూరములో సాలిగ్రామమున కలదు. శ్రీకాకుళం నుండి శ్రీ కూర్మంకు బస్సు మార్గములు కలవు. రైలులో అయితే శ్రీకాకుళం రోడ్ అంటే ఆముదాలవలస రైల్వేస్టేషన్ లో దిగి శ్రీకాకుళం మీదుగా శ్రీ కూర్మం వెళ్ళవచ్చు ఈ విధంగా అయితే 19 మైళ్ళ దూరముంటుంది. భారత దేశములో ఇటువంటి పుణ్యక్షేత్రము మరి ఎచ్చటను లేదు. ఇక్కడ ఉన్న శిల్పాలు, కళానైపుణ్యాలు ప్రాచీన సాంప్రదాయాలైన శిల్పాలు మరి ఎచ్చటను లేవు. ప్రాచీనమైనది కనుక తెలుగు కళామ తల్లిపై వైంచేసి యున్న శ్రీ కూర్మనాధస్వామి దేవాలయము చూడ వలసినదే.

★

## 'అనుగ్రహం'

విఖ్యాత దర్శకుడు శ్రీ శ్యాంబెనెగల్ దర్శకత్వంలో రూపొందిన 'అనుగ్రహం' రంగుల చిత్రం త్వరలో విడుదలకు నిరీక్షిస్తోంది. వాణిశ్రీ ప్రధానపాత్ర ధరించిన సంచలన చిత్రానికి నిర్మాత క. వెంకట్రామారెడ్డి. సహ నిర్మాతలు: యమ్. శరదారెడ్డి, వి. మల్లిఖార్జునరెడ్డి.

♦ ♦ ♦

## 'సూర్యచంద్రులు'

ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్ నిర్మాత శ్రీ క. రాఘవ నిర్మించిన 'సూర్యచంద్రులు' చిత్రం త్వరలో విడుదల కానున్నది. సత్యనారాయణ, చంద్రమోహన్, విజయ నిర్మల, లత, ప్రవీణ ప్రధానపాత్రలు ధరించారు. దర్శకత్వం: వి. సి. గుహనాథన్.

## ★ మోసం ★

రచన: రాజేందర్ –జింబో

ఆరోజు ఆదివారం.

తీరికగా వుందని కూరగాయలు తీసుకరావడానికని బజారుకు బయల్దేరాను. సోరకాయ తీసుకరమ్మని శ్రీమతి చెప్పింది.

మార్కెట్టుచేరాను.

ఒక దుకాణం వైపుదారి తీశాను.

ఆ దుకాణంలో ఒకేఒక సోరకాయ వుంది.

"ఈ సోరకాయ ఎంతకిస్తున్నావు?" ప్రశ్నించాను ఆ షాపువాన్ని.

"యాభై పైసలు"

"నలుభై పైసలకివ్వవా?"

"ఇవ్వను"

అప్పుడే అక్కడకు వచ్చిన ఒక పెద్దమనిషి–

"నలుభై పైసలకివ్వడటనా? ఆ ప్రక్క షాపులో ముప్పైఐదు పైసలకే ఇస్తున్నారు" అన్నాడు.

నేను ఆశపడి ప్రక్క–షాపుకు దారితీశాను.

"ఈ సోరకాయ ఎంతకిస్తున్నావు?"

"అరవై పైసలు"

"అక్కడ ఆ షాపతను యాభై పైసలకే ఇస్తానన్నాడు. నువ్వేమో అరవై పైసలు అంటున్నావు?" అన్నాను.

"ఇష్టం వుంటే తీసుకొండి లేకపోతే లేదు" అన్నాడు రాష్‌గా–

"వద్దు" అని మొదలు వచ్చినషాపునకు వచ్చి

"ఇంతకు ముందున్న సోరకాయ ఏదీ?" అని ప్రశ్నించాను.

"అక్కడ ముప్పైఐదు పైసలకే ఇస్తున్నారని మీతో అన్న పెద్దమనిషి యాభై పైసకే తీసుకెళ్ళాడు" అని సమాధానమిచ్చాడు.